# ఇదిగో తోక - అదిగో పులి

గణేష్ నవరాత్రులు అట్టహాసంగా ముగిశాయి. ఇక ముందు వచ్చేది బతుకమ్మ పండుగ. ఆ తరువాత దీపావళి. చిన్నా పెద్ద, బీదా బిక్కీ అన్ని వర్గాల వారు చేసుకునే పెద్ద పండగ.

"వినాయక చవితితో చందాలు మొదలు, దసరా మామూళ్ళు, దీపావళి టపాకాయలు, కొత్త బట్టలు, అల్లుళ్ళ అలకలు... ఇవీ మన పండగలు. ఏమంటావు బావా?" అన్నాడు ధర్మారావు కాస్త వేదాంత ధోరణిలో.

"నీవు ఈ మధ్య అదో మాదిరిగా ఉంటున్నావ్. హాయిగా, హుషారుగా ఉండేవాడివి. ఏమైంది" అడిగాడు జోగారావు, ధర్మారావుతో చనువుగా. వారిద్దరి మధ్య అరమరికలు లేవు. మరి జోగారావు అనుక్షణం 'నవ్వుతూ బతకాలి' అనుకుంటూ సరదాగా కాలక్షేపం చేయాలనే తత్వంగలవాడు.

'జోకారావు తాతా, నీకు తబలా వాయించడం వచ్చా' అని అడిగాడు ధర్మారావు మనుమడు రోహిత్.

'జోకారావు తాత ఏంట్రా?' కాఫీ జోగారావుకు ఇస్తూ అంది కమలమ్మ.

"అది అంతేలే నానీ, జోకులేస్తాడుగా" అందుకే జోకారావు తాత అన్నాడు చేతులు తిప్పుతూ రోహిత్.

"మరి రోహిత్ ఏం చేస్తున్నావ్. పండక్కి మా వూరు వస్తావా?"

"రాను నేను బాంబులు కాల్చాలి. మా చెల్లికి కాకరవస్తులు తేవాలి" సంబరంగా చెప్పాడు.

"ఇంకా పండగ ఓ నెలరోజులుంది కదరా"

"ఆ బాంబుల బావ వస్తాడట. హైటెక్ బాంబులు తెప్పించుకోవాలి"

"బాంబుల బావ ఎవర్రా?"

"అదే జోకులతాత, మీ అబ్బాయి మనుమడు, నా అంత ఉంటాడే వాళ్ళ నాన్న ఒకరోజు అతను వస్తే బాంబుల మోహను వచ్చాడన్నారుగా"

"ఓహో! వాడా కడప నుంచి వచ్చిన మోహనా? నీకు ఇంకా గుర్తుందే, హరి పిడుగా"

"మరే వాడెవడనుకున్నావ్, నా మనవడు" మీసం మెలేసి అన్నాడు ధర్మారావు.

"వాడికి చిన్నప్పటి నుంచి దీపావళి టపాసులు, కాకరవత్తులు, చిచ్చుబుడ్లు, సురేకారం, పొటాష్, గంధకం, ఇంకా ఏవో కలిపి తయారు చేస్తుండేవాడు. దీపావళికి సరదాగా బంధువులకు, స్నేహితులకు కానుకగా పంపడం అలవాటయింది" అన్నాడు జోగారావు.

"జోకుల తాత నాకు ఈసారి స్పెషల్‌గా రంగు రంగులవి ఆకాశంలో పేలుతూ గొడుగులా విచ్చుకునేవి తెమ్మని చెప్పండి. ఇంకా నెలరోజులుంది గదా. నే గుర్తుచేస్తాలే. అత్తారింటికక్కడికే వస్తాడట. ఈసారి వాళ్ళ మామగారు, అత్తగారు అడ్వాన్సుగా ఫోనులో చెప్పారు. అదీగాక వాడి భార్య సుధకు ఇక్కడి మహిళా సమాజం వారు సన్మానం చేస్తారట" అన్నాడు జోగారావు.

"ఏంటీ విశేషం?" ధర్మారావు గారి పక్కనే నిలబడి ఆసక్తిగా అడిగింది వాణి.

"నేటి మేటి మహిళా దినోత్సవంలో సామాజిక సేవ మహిళా చైతన్యం కల్గించి, వారిలో స్పందన,

**కొలనుపాక మురళీధరరావు**

స్ఫూర్తి కలిగించినందుకు" అన్నాడు జోగారావు.

వాణికి ఏమీ అర్థంగాక భర్త ధర్మారావు ముఖంలోకి చూసింది.

"ఏంటీ ఈరోజు సీరియస్‌గా మాట్లాడుకుంటున్నారు" కాఫీ కప్పులతో విశాల వచ్చింది. ఆమె ఆ ఇంటి కోడలు, రోహిత్ తల్లి.

"పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాం."

"ఎవరికీ తాతా పిచ్చి?" రోహిత్ ప్రశ్న.

"మీ బామ్మకురా" అన్నాడు ధర్మారావు.

"నిజంగా" భయం, ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవి చేస్తూ తల్లి దగ్గరకు చేరాడు రోహిత్.

"పిల్లాడు భయపడుతున్నాడు, అదేం జోకండి బాబూ"

"ఏం లేదురా నానీ. తాతగారు జోక్ చేశారు"

"పిచ్చాపాటీ అంటే నీవు నీ ఫ్రెండ్స్‌తో మాట్లాడుకుంటావే అదన్నమాట" వివరించింది.

'అమ్మయ్య!' అనుకుంటూ గుండె మీద చేతులు వేసుకుంటూ బామ్మ ఒళ్ళోకి చేరి ముఖంలో చూడసాగాడు రోహిత్.

ఇంతలో సార్ 'దసరా మామూళ్ళు' అంటూ ఒక

రిజిష్టరు పట్టుకొని వచ్చారు టెలిఫోన్ వాళ్ళు.

ఏభై రూపాయలు తీస్తుంటే, "సార్, సార్ ఏభై రూపాయలకు ఏమొస్తాయి? ఇంకొక వంద కలిపి రాయండి" అన్నాడు టెలిఫోను లైన్‌మెన్.

"లేదులే, మా ఒక్క ఇల్లే కాదు కదా. అందులోనూ మీరుగాక గ్యాస్, కరెంట్... ఇలా చాలామంది బెడద తప్పించుకోలేం కదా."

"నా పేరు రాయకు ఇష్టముండదు"

"సరే సార్" అని వెళ్ళిపోయారు డబ్బులు తీసుకుని.

"అమ్మయ్య తొలి గండం గడిచింది. ఇక భోజనాలకు లేవండి" అంది వాణి.

"అమ్మగారు, మాకు రెండు రోజులు సెలవిప్పించండమ్మా" చేతులు నులువుకుంటూ అంది.

"అదేంటే మొన్ననే మూడు రోజులు మీ వూరికి వెళ్ళావుగా" ఆశ్చర్యంగా కమలమ్మ అడిగేసరికి.

"మాకు పండగలుంటాయి కదమ్మా, మా వుట్టింటికి పోతున్నా. కొత్త అల్లుడు వస్తున్నాడట. మా అయ్యా వస్తూండు పండక్కి తీసుకపోవటాన్ని. మాకు నోములున్నవి గదా" అంది ముందుగల్లనే చెబుతున్న ఆ తరువాత...అని ఆగిపోయింది. కమలమ్మ ముఖం చూస్తూ.

"ఇంకా పండగ పదిరోజులుంది గదనే. నీ బదులు ఎవరికైనా చెప్పిపో. మాకూ చుట్టాలు వస్తారు"

"రెండు, మూడు రోజులే గదా, ఏదో సర్దుకోండి" అంటూ వెళ్ళిపోయింది.

దసరా మామూళ్ళతో సగం జేబులు ఖాళీ. ఒకే నెలలో రెండు భారీ పండగలు. బడ్జెట్ లోటు, ఏం చేయాలో తోచడంలేదు ప్రభాకర్‌కు. ఇంతకు ముందే పండగ లోక్ తీసుకున్నాడు.

దసరా, దీపావళి జల్సా పండుగలు, కుటుంబం అంతా కలిసి ఆనందోత్సవాలతో జరువుకునే ధూం-ధాం టపాకాయల మోతతో జరువుకునే సరదా పండగలు. నేనూ కూడా అత్తగారింటికి వెడితే అనుకున్నాడు, మరి నాన్నగారు, అమ్మ ఒంటరిగా అందులో ఈ వయస్సు ఇంకా అత్తగారిల్లేంటి బావమరదులకే, అల్లుళ్ళు, కోడళ్ళు వస్తే, ఇంకా పాత అల్లుళ్ళను ఎవరు ఖాతరు చేస్తారు. ఏదో ముసలి అత్తగారు, అల్లుడొచ్చారనుకున్నా మిగతా సభ్యులకు మాత్రం ఇరకాటంగానే ఉండదు మరి.

సరే మన ఇంట్లో మనమే బాంబుల మోహన్, జోగారావు అంకుల్ ఉంటారు కదా. వాళ్ళతో సరదాగా జరువుకుంటే సరిపోలే అనుకున్నాడు ప్రభాకర్.

వారం రోజులు గడిచాయి. ఎక్కడ చూసినా పండగ సరదా కనబడుతోంది.

రోహిత్ సంబరపడిపోతున్నాడు. "బాంబుల బావ వస్తాడు, బాంబులు తెస్తాడు. చిచ్చుబుడ్లు కాల్చుకుంటా" నిద్రలో కూడా కలవరింతలు.

పండుగ పేరు మీద సరుకుల ధరలు పెంచారు.

## కృతజ్ఞత

**నా** తలిదండ్రులకు
కృతజ్ఞతలు!
పేదోళ్ళను చూసినపుడు
నా కంటతడి పెట్టగలిగే
అందమైన మనసు
నాకు బహూకరించినందుకు!

## అం'తరం'

**నా**న్న
దుక్కికెళతానన్నాడు
వర్షం కావాలంటూ!
నేను
క్రికెట్ కెళతానన్నాను
వర్షం వద్దన్నాను!!

## తెలు'గోడు'

**తె**లుగుకు
ప్రాచీన హోదా
థేంక్స్!!

## రాజకీయం!

**మా**ట మాటకీ తంత్రం
ఇదేమిటని అడిగితే
వాక్ స్వాతంత్రం!

- గుడిమెట్ల గోపాలకృష్ణ

స్కీముల పేరిట ఉచితం ఒకటి కొంటే మరొకటి అంటూ వినియోగదార్లను ఆకర్షిస్తున్న వ్యాపారస్తులు.

గాంధీ బ్రాందీ నువ్వా నేనా అన్నట్టుగ పోటీపడుతున్న రోజు దసరా, గాంధీ జయంతి ఒకే వారంలో రావడం విశేషం. ఇక మందుబాబులు ముందు జాగ్రత్తగానే మూడు రోజుల ముందే తమకు కావాల్సిన స్టాక్ డంప్ చేసుకున్నారు. అసలే ఇది మందు పండగ. కిక్ ఇచ్చే పండగ. సరదా వదులుకునే పిచ్చివాళ్ళు కాదు కదా అంతటా మందేమాతరం, ఎవ్రీ టైం మందు, ఎనీ టైం మందు, ఎనీ టైం.. ఏలికవారు ఏటీఎం ఉన్న ఈ రోజుల్లో ఇక సరదాలకు కొదవా?

నాన్నగారూ టైగర్ టైగర్ వస్తోంది. గంతులేస్తూ భయంగా, ఆశ్చర్యంగా రోహిత్ హడావిడి. శిల్పారామంలో దసరా వేడుకలు చూసేందుకు వెళ్ళిన రోహిత్ పులిరాయుళ్ళ వేషాల సందడి, రంగుల హంగుల దున్నపోతుల అలంకరణ ఒకవైపు, దాని డప్పులు, కొమ్ములు, బాజా భజంత్రీల ఊరేగింపులతో వాడవాడా తిరుగుతున్నా, భయ్యాలు, పాతబస్తీ నుంచి

## ఉగాది

**శి**శిరంలో ఆకులు రాలిన మోడు
అంతరించిపోయే సమయం ఆసన్నమైందని
తన జీవితాన్ని తలచుకొని చింతించలేదు
నేలరాలిన ఆకులు చివరిసారిగా వీడ్కోలు చెబుతూ
పచ్చ పచ్చని చిగుళ్ళతో కళకళలాడాలని
రంగు రంగుల పూలతో పరిమళాలు వెదజల్లాలని
వసంతానికి స్వాగతం పలికాయి.
పచ్చని చెట్లపై పిచ్చుకల ముచ్చట్లు వినాలని
కోయిలమ్మ గొంతులో కొత్త రాగం వినాలని
గున్నమావి గుత్తులు వయ్యారంగా తలలూపుతుంటే
కొత్త రుచులు చూడాలని చిలుకమ్మలు వాలుతున్నాయి
సూర్యోదయాన్ని అడ్డుకోవాలని
కప్పుకొన్న మంచుచీర కరిగిపోయి
చలిని దూరంగా పారద్రోలింది.
అపుడే వేసవి తాపం తన ప్రతాపం చూపించాలని
సూర్యునితో చెలిమి చేసింది.
శిశిరానికి వీడ్కోలిచ్చిన వసంతుడికి
వేపపూవు తలంబ్రాలు పోయాలి
తెలుగు వెలుగుల ఉగాది అడుగుపెడుతుంటే
కళాతోరణాలు కట్టి వేదికనలంకరించాలి
కవితా మాలికలల్లి కోయిలమ్మను ఆహ్వానించాలి
గుడిలో గంటలు మ్రోగుతుంటే
పంతులుగారి పంచాంగ శ్రవణం
వీనుల విందుగా వినేవారందరికీ
రాశి ఫలితాలు శుభప్రదమై సౌభాగ్యాన్ని అందించాలి
చేదు అనుభవాల్ని మరచిపోయి- తియ్యటి అనుభూతుల్ని పంచి
వలపు పులుపు లందించే వగరు పొగరుల మధ్య
ఉప్పు కారం లాంటి మంచి చెడులు
అందించే సందేశం మనిషికెంతో అవసరం
ఆరు రుచుల ఉగాది పచ్చడి, కష్టసుఖాలు కలబోసిన
జీవితాలకు పంచి ఇచ్చే పండుగ ప్రసాదం
చైతన్యం రేపటి ఆశలకు కొత్త ఊపిరిపోసి
అలసిపోయిన హృదయాలకు ఆలంబనగా
నీ కోసం నేనున్నానంటూ వసంతాలు వచ్చిపోతున్నా
కాలం నీ వెంటే నేనున్నానంటూ ముందుకు నడిపించి
సామాజిక స్పృహనందించి- ఉషస్సులో ఉగాది ఊపిరిపోస్తుంది.
నా మనోగీతాన్ని ఆలపించి- మనసు అంతరంగాన్ని ఛేదించి
ఉగాది హేల జరుపుకోవాలని ఆనందాన్ని నెమరువేసుకొంటూ
గతాన్ని శిథిలపరిచి- కొత్తదనాన్ని ఆస్వాదించాలని
నిన్నటిలో నేడు కరిగిపోయినా- రేపటి కోసం ఎదురు చూస్తూ
కాలం చేసిన గాయాలను మౌనంగా భరిస్తూ
ఎన్ని శిశిరాలొచ్చినా వసంతం కోసం ఎదురు చూస్తూనే ఉంటాను
ఉగాదులెన్నో జరుపుకోవాలని మళ్ళీ మళ్ళీ కోరుకొంటాను
తెలుగులోని కమ్మదనం- అమ్మలోని అనురాగం
అనుబంధాలు ముడివేసుకొని ఆప్యాయంగా పలుకరించాలి
ఉగాది రాకతో వసంతాలు విరబూయాలని ఆశిద్దాం

**-తాటికోల పద్మావతి**

మొదలవుతూంది. నల్లగ మెరుస్తుంటాయి. బహుశా మహిషాసుర ప్రతిరూపాలుగా భావించి దుర్గామాత వేషధారిణితో బెంగాలీ సంప్రదాయంగా నవరాత్రోత్స వాలు జరుపుకుంటారు. దాండీ నృత్యాలు చాలా బావుంటాయి. రోహిత్, వాళ్ళమ్మ కూడా బాగా చేస్తుం దని వాళ్ళ క్లబ్బులో అంతా మెచ్చుకుంటారు.

ఇక భాగ్యనగరంలో సందడే సందడి. బట్టలు, నగలు, చెప్పుల దుకాణాలు... ఎక్కడ చూసినా జన సంద్రం. అబ్బో ఈ ఏడాది ధరలు మండిపోతున్నాయి. మా కాలంలో జేబులో రూకలు, బస్తాలనిండా సరు కులు. ఇప్పుడేమో బస్తాలో రూకలు, జేబులో సరుకులు.

మా తాత ఎల్లగుర్రాన్ని ఎక్కిందని ఒకరు చెబు తూంటే, మరొకరు మా తాతలు నేతులు తాగారని గతకాలపు స్మృతులు నెమరేసుకుంటున్నారు.

"అమ్మా బెడ్ రూంలో పులి" వణుకుతూ వచ్చి తల్లిని చుట్టేసుకుంది పద్మ.

"బెడ్ రూంలో పులి ఏంటే" కంగారుగా విశాల అడిగింది, కూతురిని దగ్గరికి తీసుకుంటూ.

ఆ అలజడికి అందరూ వారిని సమీపించారు. నిజమే నేమో నన్న అనుమానం వారికి కలిగింది. ఈ మధ్య జూలోనుంచి పులి తప్పించుకున్నట్టు వార్త లొచ్చాయి. నెమ్మదిగా కిటికీలో నుంచి తొంగిచూశారు. అంతా చీకటి. 'గుర్ గుర్...' మని శబ్దం మాత్రం వినిపిస్తోంది. తోక మాత్రం మంచం నీడలో లీలగా కన్పిస్తోంది.

తలుపు బయట గడిపెడదామని అడుగు కదిపే సరికి గుర్ గుర్ శబ్దం పెద్దగా విన్పించింది. భయంతో అంతా కిందికి వచ్చారు. మెట్ల మీద ఏదో దొర్లిన చప్పుడవడంతో అంతా బిక్కచచ్చిపోయారు.

ఏంచేయాలో తోచక అంతా ఓ చోట చేరారు.

"ఏంటీ ఇంట్లో అంతా చీకటిగా ఉంది" అంటూ ధర్మారావు లోపలికి వచ్చారు.

చెయ్యి పట్టుకుని లాగి, "ష్!... గట్టిగా మాట్లాడ కండి. మేడ మీద పులి చేరింది" అంది కమలమ్మ.

"నీ మొహం పులేంటే, దసరా వేషం కావచ్చు. నే చూసొస్తానుండు"

"వద్దండీ. మేము వెళ్ళొచ్చాం. ఇంత పెద్ద తోక ఆడిస్తూ మంచం కింద ఉంది"

బయట ఎవరో టపాసులు కాలుస్తున్నారు. గందర గోళంగా ఉంది. ప్రభాకర్ ఇంకా రాలేదు.

"పోలీసులకు ఫోన్ చేస్తా ఉండు" అని ప్రయత్నిస్తే, అదీ పనిచేయలేదు.

## రోడ్డు

నగరంలో రోడ్డు
నిరంతరం
జోరుగా సాగే
వాహనాల వాగు
అడ్డం వచ్చిన వారిని
ఎగరేసుకపోయే
కాలనాగు

*- సింగిడి రామారావు*

"సెల్ ఎక్కడ పెట్టార్రా" అడిగాడు ధర్మారావు.

"నాన్న తీసుకెళ్ళాడు"

"ఇంతకీ రోహిత్ ఎక్కడ"

"బయటకెళ్ళాడు. ఎదురింటి రాము తీసుకెళ్ళాడు"

మేడ మీద నుంచి భయంకరంగా పులిగర్జన విన్పించింది. దానితోపాటు ఏవో చప్పుళ్ళు. ముస లాయనలో కూడా కంగారు మొదలైంది.

గెంతినట్టు చప్పుడు. ఒక్కసారి నిశ్శబ్దం. "పైన ఏమి జరుగుతుందో. ఏంటి ఈ రోజు కరెంటు ఇంతసేపు పోయింది."

మెల్లగా ధర్మారావు వీధిలోకి వెళ్ళి రోహిత్ ఉన్నాడేమోనని రాము వాళ్ళింటికి వెళ్ళాడు. ఇద్దరూ లేరు. పబ్లిక్ బూత్ నుంచి పోలీసులకు ఫోన్ కోసం ప్రయత్నించాడు. ఇంతలో ఇంట్లో బాంబు పేలిన చప్పుడు వినపడింది. ఫోన్ ఎంగేజ్. భయంతో ఇంటి కేసి బయలుదేరాడు.

ఇంతలో లైట్లు వెలిగాయి. ధర్మారావు గేటులో అడుగు పెట్టగానే మళ్ళీ లైట్లు పోయాయి. తనను రాసుకుంటే ఏదో జంతువు బయటకు పరిగెత్తినట్టు అనిపించింది. గాబరాతో పక్కకు తూలిపడ్డాడు.

"నిజంగా పులే, ఇదిగో తోక" అన్నారెవరో.

పక్కనే ఎవరో ధమధమ పటాకులు కాలుస్తున్నారు.

గేటు ముందు ధాం ధాంలతో చెవులు చిల్లులు పడేలా పెద్ద శబ్దం. వరుసగా పేలాయి.

"హాయ్! బాంబుల బావ వచ్చాడోచ్" అంటూ రోహిత్ పరుగెత్తుకుంటూ బయటకు వచ్చాడు పులివేషంతోనే.

"హారి భడవా! ఇదంతా నీ పనా" అని అంతా గుండెలమీద చేయివేసుకుంటూ. ■